క్లుప్తంగా

ఎస్‌ఎఫ్‌ఐ మండల కమిటీ ఎన్నిక



సురేష్‌నాయక్, అధ్యక్షుడు

పెద్దవూర : ఎస్‌ఎఫ్‌ఐ మండల నూతన కమిటీని మంగళవారం మండల కేంద్రంలో ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా రమావత్ సురేష్‌నాయక్, ప్రధాన కార్య దర్శిగా ఖమ్మంపాటి సాయికుమార్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్‌ఎఫ్‌ఐ నిరంతరం విద్యారంగ సమస్యలపై పోరాటం చేస్తుందన్నారు. పెండింగ్‌లో ఉన్న రూ.5,117కోట్ల స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల అధికారులుగా ఎస్‌ఎఫ్‌ఐ నాగార్జున సాగర్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు నల్లబెల్లి జగదీష్, కోరె రమేష్‌లు వ్యవహరించారు.

వీరారెడ్డికి నివాళి

దేవరకొండ : విద్యార్థి ఉద్యమ నాయకుడు రాగిరెడ్డి వీరారెడ్డి 42వ వర్ధంతిని మంగళ వారం ఎస్‌ఎఫ్‌ఐ డివిజన్ కమిటీ ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్ వీరారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వీరారెడ్డి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాహుల్, కిరణ్, హేమంత్, గణేష్, రాజేష్, శ్రవణ్, హేమ, శంకర్, తదితరులున్నారు.

పోస్టాఫీసులో ఎగరని జాతీయ జెండా



స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు నిర్వహించని కొండమల్లేపల్లి పోస్టాఫీస్

కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని సబ్ పోస్ట్ కార్యాలయం ఎదుట మంగళవారం స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను నిర్వహించలేదు. అంతటా 77వ స్వాతంత్య్ర దినోత్స వేడుకలను ఘనంగా నిర్వహిస్తుండగా మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయమైన సబ్ పోస్టాఫీసులో స్వాతంత్య్రదినోత్సవ వేడుకలను తప్పకుండా నిర్వహించాల్సి ఉంటుంది. కానీ అక్కడ సబ్ పోస్ట్‌మాస్టర్ సదాలక్ష్మి స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను విస్మరించడంపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

విశ్వవ్యాప్తమవుతున్న దేశ ఖ్యాతి



మాట్లాడుతున్న డాక్టర్ మురళీకృష్ణ

మిర్యాలగూడ టౌన్ : దేశ ఖ్యాతి విశ్వవ్యాప్తం అవుతుందని, అమరుల త్యాగ ఫలాలు నేడు నిజమవుతున్నాయని నైజాం విముక్త స్వాతంత్య్ర అమృతోత్సవ కమిటీ జిల్లా అధ్యక్షులు రాయపూడి జగన్‌మోహన్‌రావు, డాక్టర్ మురళీకృష్ణ, ప్రముఖ న్యాయవాది గూడూరు శ్రీనివాస్‌రావు అన్నారు. మంగళవారక్తా కమిటీ ఆధ్వర్యంలో స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం వారు మాట్లాడారు. 10ఏళ్ల నుంచి భారతదేశం శరవేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బొద్దుపల్లి రామకృష్ణ, రామకృష్ణ, కట్టర్, లోకేష్, నవీన్, కంచర్ల అనంతరెడ్డి, వసంత, సుధాకర్, భరత్, సంధ్య తదితరులున్నారు.

ఉత్తమ సర్పంచ్‌గా వెంకటరమణచౌదరి



అవార్డు అందుకుంటున్న సర్పంచ్

మిర్యాలగూడ : స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా మండలంలోని శ్రీనివాస్‌నగర్ గ్రామ సర్పంచ్ భోగవెల్లి వెంకటరమణచౌదరి ఉత్తమ సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. మంగళ వారం స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని పరేడ్ గ్రౌండ్‌లో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ కర్ణన్ చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా వెంకటరమణచౌదరి మాట్లాడుతూ పురస్కారం లభించడంతో బాధ్యత మరింత పెరిగిందన్నారు. గ్రామాన్ని మరింతగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు.

వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలు

77వ స్వాతంత్య్ర దినోత్సవాలను వాడవాడలా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ప్రభుత్వ, ప్రైవేట్ రాజకీయ పార్టీల కార్యాలయాల్లో ఆవిష్కరించారు. అలాగే ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే క్రీడల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు.

– సాక్షి నెట్‌వర్క్



మిర్యాలగూడ : ఆర్డీఓ కార్యాలయంలో జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు, ఆర్డీఓ చెన్నయ్య, తదితరులు



హాలియా : మున్సిపల్ కార్యాలయం వద్ద జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే నోముల భగత్, తదితరులు



మిర్యాలగూడ : డీఎస్పీ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న డీఎస్పీ వెంకటగిరి, సీఐలు,



వేములపల్లి : ఎంపీడీఓ కార్యాలయంపై జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ సునీత



మిర్యాలగూడ : ఎంపీడీఓ కార్యాలయంలో..



మిర్యాలగూడ టౌన్ : కోర్టు ఆవరణలో..



అడవిదేవులపల్లి, ఎంపీడీఓ కార్యాలయంలో..



హాలియా : జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఎంపీపీ పేర్ల సుమతిపురుషోత్తం



హాలియా : జాతీయ జెండాను ఎగురవేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పార్వతమ్మశంకరయ్య



త్రిపురారం : ఎంపీడీఓ కార్యాలయంలో..



నిడమనూరు : తహసీల్దార్ కార్యాలయం ఎదుట..



నాగార్జునసాగర్ : మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట జెండాను ఆవిష్కరిస్తున్న చైర్‌పర్సన్



హాలియా : జాతీయ జెండాకు వందనం చేస్తున్న నల్లగొండ డీఈఓ ఆంజనేయులు



హాలియా : జాతీయ జెండాకు వందనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



నాగార్జునసాగర్ : మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట జెండాను ఆవిష్కరిస్తున్న చైర్‌పర్సన్



మిర్యాలగూడ : రాణిరుద్రమదేవి వేషధారణలో చిన్నారి



మిర్యాలగూడ : సుభాష్ చంద్రబోస్ వేషధారణలో బాలుడు



దేవరకొండ : భారతమాత వేషధారణలో చిన్నారి



తిరుమలగిరిలో ఎంపీడీఓ కార్యాలయంలో..



పెద్దవూర : జెండాకు వందనం చేస్తున్న ప్రజా ప్రతినిధులు, అధికారులు



మిర్యాలగూడ టౌన్ : తహసీల్దార్ కార్యాలయంలో..



డిండి: తహ సీల్దార్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న తహసీల్దార్



కొండమల్లేపల్లి : లైట్ మోటార్ వెహికల్ యూనియన్ ఆధ్వర్యంలో..



చింతపల్లి : ఎంపీడీఓ కార్యాలయంలో..



పెద్దఅడిశర్లపల్లి : గుడిపల్లి పోలీస్ స్టేషన్‌లో..



నాగార్జునసాగర్ : బుద్ధవనంలో..



పెద్దవూర : జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు



త్రిపురారం : పెద్దదేవులపల్లిలో..



కొండమల్లేపల్లి : ఎంపీడీఓ కార్యాలయంలో..

మహనీయుల ఆశయ సాధనకు కృషి చేయాలి

దేవరకొండ : మహనీయుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మంగళవారం పట్టణంలోని గాంధీ బజార్‌లో రూ.12లక్షలతో ఏర్పాటు చేసిన మహాత్మాగాంధీ, గౌతమ బుద్ధుడి విగ్రహాలను ఆయన ఆవిష్కరించారు. అనంతరం డిండి మండలానికి చెందిన 63మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. అలాగే స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, , వైస్ చైర్మన్ రహత్ అలీ, కమిషనర్ వెంకటయ్య, కౌన్సిలర్లు అంజిగౌడ్, జయప్రకాష్, సైదులు, నేతాళ్ల భాగ్యలక్ష్మీ, ఏఈ రాజు, చిత్రం ప్రదీప్, తౌఫిక్‌ఖాద్రీ, ఇలియాస్ ,గార్లపాటి దామోదర్, రఘురాములు, డిండి ఎంపీపీ మాధవరం సునీత కృష్ణ, రాజినేని వెంకటేశ్వర్‌రావు, నాగార్జున్‌రెడ్డి, జంగారెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, కాశన్న, రవీందర్‌రావు పాల్గొన్నారు.

ఢిల్లీ రైతు ఉద్యమ అమరులకు నివాళి

మిర్యాలగూడ అర్బన్ : ఢిల్లీ రైతు ఉద్యమంలో మృతిచెందిన రైతులకు సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో వారి చిత్ర పటాల వద్ద మంగళ వారం నివాళులర్పించారు. ఆగస్టు 14రాత్రి 8 గంటల నుంచి అర్ధరాత్రి 1 గంట వరకు నిర్వహించిన సభ, మాట, పాట అనే కార్యక్రమంలో భాగంగా కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్‌కెఎం జిల్లా నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. దేశంలో జరిగిన చారిత్రాత్మక రైతు ఉద్యమాల స్ఫూర్తితో ఉద్యమించి మిగిలిన డిమాండ్లను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు వస్కుల మట్టయ్య, రాగిరెడ్డి మంగారెడ్డి, వస్కుల సైదమ్మ, గువ్వల వెంకటయ్య, గోపి, కాశి, రామకృష్ణ, యాదగిరి, దేవరకొండ చంద్రమౌళి, సీతారాములు, లింగయ్య, రామాచారి, రాములు తదితరులున్నారు.

నేటినుంచి కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు సర్వే

అడవిదేవులపల్లి : లెప్రసీ, కుష్టువ్యాధి గ్రస్తుల కేసులను గుర్తించేందుకు ఈనెల 16వ తేదీ నుంచి 31వ తేదీ వరకు ఆశవర్కర్లు ఇంటింటి సర్వే చేపట్టాలని డాక్టర్ ఉపేందర్ అన్నారు. మంగళవారం స్థానిక ప్రాథమిక కేంద్రంలో ఏఎన్‌ఎంలు, ఆశ వర్కర్లతో నిర్వహించిన శిక్షణ కేంద్రంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ సత్యనారాయణరెడ్డి, నర్సింగ్ ఆఫీసర్ విజయ, జ్యోతి, ఎంఎల్‌హెచ్‌పీ మానిక, బేబిలతో పాటు ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు ఉన్నారు.

మాజీ సైనికుడిని సన్మానించిన ఆర్టీసీ డీఎం



మాజీ సైనికుడు సుధాకర్‌ను సన్మానిస్తున్న ఆర్టీసీ డీఎం

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ పట్టణానికి చెందిన మాజీ సైనికుడు దోమకొండ సుధాకర్‌ను మంగళవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా విధి నిర్వాహణలో మెరుగైన సేవలను అందించిన ఆర్టీసీ ఉద్యోగులకు ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డీఎం సంధ్యారాణి, ఎంఎఫ్ యాదగిరి, జనార్దన్ ఉన్నారు.

అవకాశం వస్తే.. ఆదరించండి



చిల్కాపురం పాఠశాలకు స్పోర్ట్స్ డ్రెస్‌లు, బ్యాగులు అందిస్తున్న పాండురంగారెడ్డి

తిరుమలగిరి సాగర్ (నాగార్జునసాగర్) : రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు అవకాశం వస్తే ఆదరించాలని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని చిల్కాపురం, నాయకునితండా, తిమ్మయపాలెం, తునికినూతుల గ్రామాల్లో 20 నిరుపేద కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.5వేల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. చిల్కాపురం ప్రాథమిక పాఠశాలకు రూ.50 వేల విలువ చేసే స్పోర్ట్స్ డ్రెస్‌లను, బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాండురంగారెడ్డి మాట్లాడారు. బుసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయన్నారు. చిల్కాపురం ప్రభుత్వ పాఠశాల, ప్రైవేట్ పాఠశాలకు దీటుగా నిర్వహించి గురుకులాల్లో ఉత్తమ ప్రతిభ కనపర్చడం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ యడవల్లి దిలీప్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు రమణ ముత్తయ్య, జ్యోతి రామకృష్ణ, సుంకిరెడ్డి ప్రభావతి సంజీవరెడ్డి, నిడమనూరు రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు వెంకటరమణ , నాయకులు జలీల్ పాషా, ప్రదీప్‌రెడ్డి, టీచర్లు సైదులు, శివప్రసాద్, పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు సన్మానం



తహసీల్దార్‌ను సన్మానిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్, కౌన్సిలర్లు

హాలియా : అనుముల మండల తహసీల్దార్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన జయశ్రీని హాలియా మున్సిపల్ చైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు మంగళ వారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ జయశ్రీని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నల్లగొండ సుధాకర్ , జిల్లా కౌన్సిలర్స్ ఫోరం చైర్మన్ బీఆర్‌ఎస్ పార్టీ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ వెంకట్‌రెడ్డి గంగాభవాని, కౌన్సిలర్లు వెంకటయ్య, శ్రీనివాస్, ప్రసాద్ నాయక్, సీనియర్ నాయకులు వడ్డె సతీష్‌రెడ్డి, ఏఎస్‌ఓ రవీందర్ రెడ్డి ఉన్నారు.

బీజేపీ నాయకుల తిరంగా యాత్ర ర్యాలీ

నల్లగొండ టూటౌన్ : ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా మంగళవారం బీజేపీ నాయకులు జిల్లా కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయం నుంచి పెద్ద గడియారం సెంటర్ వరకు తిరంగా యాత్ర ర్యాలీ నిర్వహించారు. అంతకుముందు పార్టీ కార్యాలయంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్‌రెడ్డి జాతీయ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్‌లు పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్ పనులకు శంకుస్థాపన

రామగిరి(నల్లగొండ): తిప్పర్తి గ్రామ పంచాయతీలో వాటర్ ప్లాంట్ నిర్మాణ పనులకు బీఆర్‌ఎస్ జెడ్పీ ఫ్లోర్ లీడర్ పాశం రాంరెడ్డి మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జెడ్పీ నిధుల నుంచి రూ.5 లక్షలతో వాటర్ ప్లాంట్, రూ. 5 లక్షతో ప్లాంట్ గది నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు.

రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు సరికాదు

నల్లగొండ క్రైం : పోలీసులపై టీ పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు సరికాదని నల్లగొండ జిల్లా పోలీస్ అసోసియేషన్ ప్రతినిధులు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం విధులు నిర్వహిస్తున్న పోలీసులను గుడ్డలు ఊడదీసి కొడతం, డైరీలో పేర్లు రాసుకున్నాం అని మాట్లాడడం దురదృష్టకరమన్నారు. రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు పోలీసుల ఆత్మస్థైర్యం దెబ్బతినేవిధంగా ఉన్నాయని అసోసియేషన్ నాయకులు జయరాజ్, సోమయ్య తదితరులు పేర్కొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



దేవరకొండ : జాతీయజెండాకు వందనం చేస్తున్న ప్రవళ్లికకిషన్‌నాయక్, తదితరులు

దేవరకొండ : మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నేనావత్ ప్రవళ్లికకిషన్‌నాయక్ అన్నారు.మంగళ వారం స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా పట్టణంలోని 6వ వార్డులో ఆమె జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. మహనీయుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. అనంతరం యువజన కాంగ్రెస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మహిళా శక్తి క్లబ్ నిర్వహించారు. మహిళలకు చట్ట సభల్లో 50శాతం రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వాలను కోరారు.ఈ కార్యక్రమంలో ధనలక్ష్మీ, అంజలి, రాజేశ్వరమ్మ, స్వప్న, ఎండీ.ఇమ్రాన్, కేతావత్ శ్రీధర్, ఖాజా, వెంకటేష్, శివ, బాలాజీ పాల్గొన్నారు.

ఉప్పల పద్మ నేటి సమాజానికి ఆదర్శం



పద్మను సన్మానిస్తున్న అక్షర ఫౌండేషన్ సభ్యులు

మిర్యాలగూడ టౌన్ : రచయిత్రిగా, ఉపాధ్యాయురాలిగా రాణిస్తున్న ఉప్పల పద్మ నేటి సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని అక్షర ఎడ్యుకేషన్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు విశ్వనాథం అన్నారు. మంగళ వారం స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన ఉప్పల పద్మను అక్షర ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు ఎం.సులోచనా రెడ్డి ఆధ్వర్యంలో ఆమెను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాన్య కుటుంబంలో జన్మించి అనేక అవరోధాలను అధికమించి విద్యలో ఉన్నత స్థాయికి ఎదిగిన ఉప్పల పద్మ నేటి తరానికి ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, అక్షర వెల్ఫేర్ సొసైటీ సభ్యులు ఏచూరి మురహరి, నంద్యాల కృపాకర్‌రెడ్డి, పులి కృష్ణమూర్తి, ఉప్పల శ్రీనివాస్, చంద్రారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు రేణుక, సుకన్య, నాగమణి, జ్యోతి, పార్వతి, గీత, విజయదుర్గ తదితరులున్నారు.

శ్రీకాంతాచారి జయంతిని అధికారికంగా నిర్వహించాలి

నల్లగొండ టౌన్ : తెలంగాణ మలిదశ ఉద్యమంలో అమరుడైన శ్రీకాంతాచారి జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని శ్రీకాంతాచారి తల్లి కాసోజు శంకరమ్మ విజ్ఞప్తి చేశారు. మంగళ వారం శ్రీకాంతాచారి 37వ జయంతి సందర్భంగా గడియారం సెంటర్‌లోని శ్రీకాంతాచారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పర్వతం అశోక్, కాసోజు శంకరాచారి, విజయ్ రాజు, బ్రహ్మాచారి, రమణయ్య, లక్ష్మణ్, కృష్ణ పాల్గొన్నారు.

ఆపదలో అండగా ఉంటాం

మిర్యాలగూడ టౌన్ : ఆపదలో ఉన్నవారికి అండగా ఉంటామని నాయీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆలగడప గిరిధర్ అన్నారు. మంగళవారం పట్టణంలోని సుందర్‌నగర్‌లో నాయీ బ్రాహ్మణ సేవా సంఘం భవనంలో 77వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న గడ్డం సత్తయ్య, మహేశ్వరపు యాదగిరి, నాగవల్లి శ్రీనుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున మూడు కుటుంబాలకు రూ.30 వేల ఆర్థిక సాయంగా అందించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం పట్టణ అధ్యక్షులు రాయంచు నర్సింహ్మ, ప్రధాన కార్యదర్శి మేడిపల్లి సైదులు, కోశాధికారి రాచమళ్ల వెంకన్న, జంపాల సత్యనారాయణ, కృష్ణమూర్తి, యాదగిరి, శ్రీకాంత్, వెంకన్న, హన్మంతు, యాదగిరి తదితరులున్నారు.



ఆర్థిక సాయం అందజేస్తున్న గిరిధర్